# డాక్టర్ షాడో



మధుబాబు

MB PUBLICATIONS

# డాక్టర్ షాడో

( షాడో స్పై థ్రిల్లర్)

రచన:

మధుబాబు

మధుబాబు పబ్లికేషన్స్

మాచవరం,

విజయవాడ-520 004

© Author
© Madhu Baabu
This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

Doctor Shadow

By
MADHU BAABU

తృతీయ ముద్రణ:సెప్టెంబర్ 2008

© మధుబాబు

ఇందులోని పాత్రలు, ప్రదేశాలు, సన్నివేశాలు, సంఘటనలు కేవలం కల్పితాలు. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినవి కావు.

# డాక్టర్ షాడో

గుండెలమీద ఎవరో చెయ్యివేసి బలంగా అదిమినట్లు అనుభూతి చెందుతూ నిద్రలోనుంచి లేచాడు షాడో.

స్నానం చేసినట్లు చెమటలతో నిండి పోయింది శరీరం. దాహం వేస్తున్నట్లు ఎండుకుపోయాయి పెదవులు. పదునైన కత్తితో కెలుకుతున్నట్లు గోలచేయడం మొదలుపెట్టాయి షాడో కడుపు కండరాలు.

బాధ!

భరించలేని బాధ!!

గుండెల నిండా వూపిరి పీల్చుకోవటానికి విశ్వప్రయత్నం చేస్తూ తలను ప్రక్కకు తిప్పి విండోలో నుంచి బయటికి చూశాడతను.

పద్నాలుగు వేల అడుగుల ఎత్తున దట్టమైన మేఘాల మధ్యగా ప్రయాణం చేస్తోంది. అతనెక్కిన బోయింగ్ విమానం. మరో అరగంట గడిచిన తర్వాత గాని డెస్టినేషన్ చేరుకోదు.

అరగంట!

అంతవరకూ ఓర్చుకోగలడా తను ఆ బాధని??

"వాటీజ్ ఇట్ సర్? వాట్ కెన్నై డూ ఫర్ యూ?" మృదువైన కంఠంతో మధురంగా అడుగుతూ అతని దగ్గిరికి వచ్చింది ఎయిర్ హోస్టెస్.

విల్ పవర్ నంతా కూడగట్టుకొని తన పెయిన్ తనలోనే దాచేసుకున్నాడు షాడో.

"ఐ వాన్ట్ సమ్ వాటర్ బేబీ.... విండోలో నుంచి బయటికి చూసేసరికి కళ్ళు తిరిగాయి..." చిరునవ్వు నొకదాన్ని బలవంతంగా పెదవుల మీదికి రప్పించుకుంటూ అన్నాడు.

పరుగులాంటి నడకతో వెళ్ళి, ముట్టుకుంటే మాసిపోయేటంత నీట్‌గావున్న సిల్వర్ గ్లాసులో మినిరల్ వాటర్‌ని తెచ్చి ఇచ్చింది ఎయిర్ హోస్టెస్. దట్టమైన మేఘాల మధ్యగా ప్రయాణం చేస్తున్నప్పుడు బయటికి వస్తే ఎందుకు కొందరికి కళ్ళు తిరుగుతాయో వివరించి చెప్పటం ప్రారంభించింది.

చెవులు మూసుకోవాలన్న కోరికను బలవంతంగా అణుచుకుంటూ ఆ సొదను భరించాడు షాడో. నాలుగు గుక్కల్లో గ్లాసును ఖాళీ చేసి ఆమెను అవతలికి పంపించేశాడు.

లోపలికి పోయిన నాలుగే నాలుగు నిమిషాలకు ఎదురు తిరగటం ప్రారంభించింది ఆ మినరల్ వాటర్. ఎంత వేగంగా లోపలికి పోయిందో అంతకు రెట్టింపు వేగంతో బయటకు వచ్చే ప్రయత్నాలు మొదలుపెట్టింది.

అలాగే మొండిగా కూర్చుంటే పరువులు దక్కవని గ్రహించి, సీటులోనుంచి లేచాడు షాడో. అన్ స్టెడీగా అడుగులు వేస్తూ టాయిలెట్స్ దగ్గిరికి బయలుదేరాడు.

వయసు పైబడిన ప్రయాణీకుడినొకతన్ని టాయిలెట్స్ దగ్గిర్నించి ఇవతలకు తీసుకు వస్తోంది ఎయిర్ హోస్టెస్."ఆర్ యూ ఆల్ రైట్ సర్? ఇంకో గ్లాసు మినిరల్ వాటర్ ఇవ్వనా?" షాడోని చూడగానే చిరునవ్వుతో ప్రశ్నించింది.

సమాధానం ఇవ్వటానికి పెదవులు విప్పితే ఏం జరుగుతుందో షాడోకి తెలుసు.

రెండు అంగల్లో ఒక టాయిలెట్‌లోకి వెళ్ళి విసురుగా తలుపుల్ని మూశాడు.

వాష్ బేసిన్‌లో తలను పూర్తిగా వంచక ముందే శరవేగంతో బయటికి వచ్చేసింది మినిరల్ వాటర్. ఆ తరువాత వచ్చింది పసరు. దాని వెనుకగా బయలుదేరింది రక్తంవంటి ఎరుపురంగు ద్రవం.

రెండు నిముషాల తరువాత నోటిని నీటితో శుభ్రం చేసుకొని తల ఎత్తుతుండగా అతని భుజంతట్టి పలకరించింది అంతరాత్మ.

'ఆర్ యూ ఆల్ రైట్ మిస్టర్ షాడో? వాంతి చేసుకోవటం పూర్తి అయిందా??'

నొసలు ముడివేసి తలను విదిలించాడు షాడో. ఆ మాటల్ని వినకుండా వుండటానికి ప్రయత్నించాడు.

అయినా సరే అతన్ని వదిలిపెట్టలేదు అంతరాత్మ.

'నా మాటలు వినిపించుకోనంత మాత్రాన దూరంగా పారిపోతుందా నిన్ను చుట్టు ముట్టిన ప్రమాదం? నువ్వు వట్టి పిచ్చివాడివి మిస్టర్ షాడో! నీకు అంతిమ గడియలు దగ్గిర పడినట్లు తెలిసి కూడా తెలియనట్లు నటిస్తున్న మూర్ఖుడివి!!' అంటూ ప్రారంభించింది ఎత్తి పొడుపులు.

"కట్ దట్ క్రాప్! నాకు అంతిమ ఘడియలు దగ్గిర పడటం ఏమిటి.... నీముఖం!!" చిరుకోపంతో వెంటనే అడ్డుకోవటానికి ప్రయత్నించాడు షాడో.

ఆగలేదు అంతరాత్మ. తను సూటిపోటి మాటల్ని ఆపలేదు.

'ఆహార నియమాలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు బలాదూర్లు తిరిగినందువల్ల నాశనమైపోయింది నీ అన్న వాహిక. ఎడతెరిపిలేని స్మోకింగ్ నీ ఊపిరితిత్తుల్ని ధ్వంసం చేసేసింది. ఆల్కహాల్ విపరీతంగా సేవించటం వల్ల నశించి పోయింది నీ రెజిస్టెన్స్ కెపాసిటీ. హేండిల్ చేసిన ప్రతి ఎస్సైన్‌మెంట్‌లోను నువ్వుతిన్న చావు దెబ్బలు నీ నాడీవ్యవస్థను ఛిన్నా భిన్నం చేసేశాయి. కొనప్రాణాలతో వున్న అస్థిపంజరానివి నువ్వు... అంతిమ ఘడియలు దగ్గర పడుతున్న అభాగ్యుడివి...'

టాయిలెట్ రూమ్‌లోకి రావటం తప్పయి పోయిందేమోనన్న ఆలోచన షాడో మనసులోకి అడుగుపెట్టింది. అది గమనించి మరింత ఫ్లేరప్ అయిపోయిందతని అంతరాత్మ.

'కరాటే, కుంగ్‌ఫూ ప్రాక్టీస్ చేసిన శరీరాన్ని ఎటువంటి అలవాట్లయినా ఏమీ చేయలేవని గర్వం నీకు... ఆ గర్వమే నిన్ను పతనావస్థకు చేరువగా తీసుకుపోబోతున్నది. నీ అంతం చూడబోతున్నది...'

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=367**